# ఆనందరావు - ఆవు

పొత్తూరి విజయలక్ష్మి

ఆనందరావు అంటే హస్బెండ్ ఆఫ్ అరుణ. ఫాదరాఫ్ శరత్ అండ్ భరత్, గవర్నమెంటాఫీసులో ఎంప్లాయి. ఓ. ఎమ్. ఐ. జి. ఇంటికి ఓనరు. మంచివాడు బుద్ధిమంతుడు


సదరు ఆనందరావుకి ఒన్ ఫైన్ డే ఎర్లీ ఇన్ ద మార్నింగ్ ఆఫీసులో ఎరియర్స్ డబ్బులు రెండు వేలు దొరికాయి. అతని కొలీగ్ జనార్దనానికి కూడా దొరికాయి. జనార్దనం లోగడ ఎప్పుడో ఆనందరావు దగ్గర వెయ్యి రూపాయలు అరువు తీసుకున్నాడు. ఆ డబ్బు తీర్చేశాడు. కాబట్టి ఆనందరావు జేబులో మూడు వేల రూపాయల్తో ఇంటికి జేరాడు కాకతాళీయంగా ఆ వేళ అతని పదో మేరేజ్ డే.

వెన్నెల్లో ఆరుబయట నవారు మంచం మీద పడుకుని వున్న ఆనందరావు అడుగుల చప్పుడువిని తలతిప్పి చూశాడు. తెల్లటి వాయిల్ చీర కట్టుకుని శ్రీ మహాలక్ష్మిలా వచ్చింది అరుణ. అతని పక్కనే కూర్చుంది. "అబ్బబ్బ చచ్చిపోతున్నాను ఈ పిల్లలతో, వాళ్ళేమో సరిగ్గా చదివి ఆఘోరించరు. వాళ్ళ టీచరేమో చీటికీ మాటికీ నన్ను చివాట్లు పెడుతుంది" విసుగ్గా చెప్తున్న భార్య నోరు మూసేశాడు ఆనందరావు.

"అరుణా! ప్లీజ్ వద్దు ఈ పూటకి పిల్లలూ చదువులూ గొడవలూ వదిలెయ్. ధరవతలూ, ఆర్థిక ఇబ్బందులూ మర్చిపో, సినిమాలూ, రాజకీయాలు మాట్లాడకు. అన్నాడు వేడుకోలుగా.

చిన్నగా నవ్వింది అరుణ "మరైతే ఏం మాట్లాడను?" అంది.

"పదేళ్ళ క్రిందట ఈ సమయంలో నువ్వేం చేస్తున్నావో



చెప్పు!" అన్నాడు అందంగా సిగ్గుపడింది అరుణ. "ఊహూ, నేను చెప్పను బాబూ! మీరే చెప్పండి" అనేసింది. "చెప్తాను క్షణానికి ఓసారి తెరవంక ఆత్రంగా చూస్తూ పిలకలు ఎగరేసుకుంటూ మంత్రాలు చదువుతున్న పురోహితులన తిట్టుకుంటున్నాను." అన్నాడు. కిలకిల నవ్వేసి కొత్త పెళ్ళి కూతురిలా సిగ్గుపడిపోయింది అరుణ. కొత్త పెళ్ళికొడుకులా అల్లరి చేశాడు ఆనందరావు. హఠాత్తుగా గుర్తొచ్చింది అతనికి, వెంటనే దిండుకింద దాచిన డబ్బు తీసి అరుణ చేతిలో వుంచి గుప్పిట మూశాడు. "ఏమిటిది!" అంటూ చూసిన అరుణ ఇంతడబ్బే ఎక్కడిది?" అని ఆశ్చర్యపోయింది.

"ఎరియర్స్ వచ్చాయి. రెండువేలు జనార్దనం బాకీ తీర్చేశాడు. అదో వెయ్యి. మొత్తం మూడువేలు నీకిచ్చేస్తున్నాను నీ ఇష్టం అన్నాడు. ఆలోచనలో పడింది అరుణ. "అరుణా ప్లీజ్. రేపొద్దున తీరిగ్గా ఆలోచిస్తువు గాని" అంటూ మరోసారి బతిమలాడి ఆనందరావు. చిన్నగానవ్వేసి అతని అభ్యర్థన మన్నించింది అరుణ.

తెల్లవారింది. దుప్పటి ముసుగులోంచి "అరుణా కాఫీ!" అని కేక పెట్టాడు ఆనంద్. మరుక్షణం లేగి "ఇల్లాలా! కాఫీ!" అని అరిచాడు. "వస్తున్నాను మహాప్రభో. ఆస్తాగండి. తెల్లవారటం అలస్యం. ఆబోతులా రంకెలు వేస్తారు. నేనే తీరిగ్గా కూర్చున్నానా!" అని విసుగ్గా సమాధానం వినపడింది. ఆ వెంటనే మనిషి వచ్చేసింది. "ఇదిగో!" అంటూ కాఫీ అందించింది. ఆత్రంగా లేచి అమృతంలా అందుకుని ఒక గుటక వేసి చేదు తాగినట్టు మొహం పెట్టాడు.

"బాగోలేదా! ఎలా బాగుంటుంది? పాలపొడి కలిపాను. ఆ పాలు కాస్తా విరిగిపోయాయి. ఈ పాలవాళ్ళతో చచ్చిపోతున్నాను. లీటరుకి మూడున్నర ఖండింతంగా పుచ్చుకుంటాడు. ఒట్టి నీళ్ళు, దెబ్బలాడితే వినిపించుకోడు. మీకు వేరేగతి అన్నట్లు నిర్లక్ష్యంగా నవ్వుతాడు. వాడికనేముంది లేండి. అందరికీ నన్ను చూస్తే నిర్లక్ష్యమే. ఆ పనిమనిషికి మొన్న పాతచీర ఇచ్చాను. మళ్ళీ ఈ నెల్లో కావాలిట. లేవు పొమ్మంటే రోజూ గిన్నెలు ధన ధన లాడించేస్తోంది. గట్టిగా తిడదాం అంటే మానేస్తుందేమో అని భయం. ఇక ఆ టైలరు ఆ చాకలి సరేసరి!" అనర్గళంగా చెప్పుకుపోతున్న అరుణ శూన్యంలోకి చూస్తున్న ఆనందరావుని చూసి ఆగిపోయింది. "ఏవిటి? ఏవిటా పిచ్చి చూపులూ? ఇప్పుడు నేనేమన్నాననీ?" అని విరుచుకుపడింది. గాలి తనమీదికి మళ్ళడంతో బెదిరిపోయి కప్పు భార్యకందించి మళ్ళీ ముసుగు తన్నేశాడు ఆనందరావ్.

విసురుగా లోపలికి వెళ్ళి ఆ విసుగంతా పిల్లలమీద చూపిస్తూ వాళ్ళ దుప్పట్లు లాగిపారేసి ఇద్దరినీ చెరోటి పీకింది అరుణ. "లేవండి వెధవల్లారా! లేచి పుస్తకాలు తియ్యండి. చదువుకుంటే ఏమీ చెడిపోరు. బారెడుపొద్దెక్కేదాకా అడ్డగాడిదల్లా పడుకుంటారు. అన్నీ అయ్యేపోలికలే." అని కసిరింది. చివాల్న లేచి రంయ్యిన బయటికి వచ్చేసి తండ్రి పక్కలో దూరారు. శరత్, భరత్‌లు అమ్మకి కోపంగా వుంటే నోరు మూసుకుని కూర్చోవాలని వాళ్ళకి తెలుసు నాన్నని చూసి నేర్చుకున్నారు.

"పీడైనా దాకపోతే ఇంకెందుకూ? పసివెధవలు బారెడు పొద్దెక్కేదాకా పాలు తాగకుండా ఎలావుంటారు? ఇవ్వాళ రాగానే డబ్బు మొహాన పారేసి పొమ్మంటాను." అరుణ సణుగుతూనే వుంది. బరువుగా నిట్టూర్చాడు ఆనందరావు. మా ఇంట్లో ఇదే భక్తిరంజని అనుకున్నాడు. హఠాత్తుగా అతనికి జాలివేసింది. అరుణకి తనలాగే తెల్లారకుండానే కాఫీ తాగే అలవాటు. తనైతే ఏదో కాఫీ అని సరిపెట్టుకుంటాడు గానీ అరుణ అలాకాదు. ఫ్రెష్‌గా వచ్చిన పాలుతోగానీ తాగలేదు. త్వరగా పాలవాడొస్తే బాగుండు అనుకున్నాడు" అతని కోరిక ఫలించి పాలవాడు వచ్చాడు. అరుణ కేకలేసింది. వాడు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి వెళ్ళిపోయాడు.

అరుణ కాఫీ కప్పులతో వచ్చే సరికి తాను మంచం మీద పడుకుని పేపరు చదువుకుంటున్నాడు ఆనందరావు. "మీతో మాట్లాడాలి ఆ పేపరు పక్కన పడెయ్యండి" అంటూ అతని దగ్గర కూర్చుంది. ఉసూరుమంటూ పేపరు పక్కన పడేసి భార్య వంక చూశాడు.


'ఈ పాల వాళ్ళతో నేను పడలేను. ఆ బాధనుండీ శాశ్వితంగా విముక్తిపొందాలని వుంది నాకు మంచి ఉపాయం ఆలోచించాను."


"ఏమిటది?" అన్నాడు ఆనందరావు మళ్లీ పేపరందుకుని.

"మన సరోజిని పిన్నిగారు లేదూ?"

"ఏ సరోజిని పిన్ని?"

"ఆవిడే నండీ! మన బందరు వెంకటేశ్వర్రావు మామయ్య






గారి పిన్ని కూతురు?"

"వెంకటేశ్వర్రావుగారా?"

"అయ్యో రామ? మీ బాబాయిగారి బావమరిదండీ!"

"ఏ బాబాయిగారు?"

"నా తలకాయ బాబాయిగారు?"

"ఏ తలకాయగారు?"

యథాలాపంగా సమాధానాలు చెప్తున్న ఆనందరావు భార్య పేపరు లాగి అవతల పారేయడంతో ఈ లోకంలోకి వచ్చాడు. "పో దీందోసాద. ఎక్కడా పేపరు చదువుకోనివ్వవు అని విసుక్కున్నాడు.

"మరేం కొంప మునిగిపోదులెండి. కొంపలో ఏం జరుగుతుందో అక్కర్లేదుగానీ ప్రపంచంలో ఏం జరుగుతుందో కావాలి మీకు. అంది అరుణ.

ఇహ లాభం లేదని మఠం వేసుకొని కూర్చున్నాడు ఆనందరావ్. "ఆ ఏవిటో చెప్పు," అన్నాడు.

ఆదికాదండీ! మన సరోజినీ పిన్నిగారు లేదూ! ఆవిడకూడా ఇలాగే పాలవాళ్ళతో నానా అవస్థలూ పడి విసిగిపోయి చివరికి ఆవుని కొనుక్కుంది. ఇప్పుడు హాయిగావున్నారు వాళ్ళు.

అలాగా?

అవును. ఏవండీ మనంకూడా ఓ ఆవును కొనుక్కుందాం అంది గారంగా.

"మనమా? ఆవునా? కొనుక్కుంటామా? ఎందుకూ?"

"ఎందుకేమిటి నా మొహం ఆవుంటే పాల ప్రోబ్లెం వుండదు."

"కానీ మనకా ఆవుగురించి ఏమీతెలియదే!"

"మరేం ఫర్వాలేదు అన్నీ నేను చూసుకుంటాగా!" హామీ ఇచ్చింది అరుణ.

"సరే అయితే నీ ఇష్టం" అంగీకారం తెలియజేశాడు. హుషారుగా లేచి వెళ్ళింది అరుణ.

మర్నాడే సరోజిని పిన్నిగారింటికి వెళ్ళి తన కోరిక చెప్పింది. ఆవిడ చాలా సంతోషించింది. మరో వారం అని ఇద్దరూ కలిసి పక్కన పల్లెటూరికి వెళ్ళి ఆవును బేరంచేసి అడ్వాన్సు ఇచ్చి వచ్చేసారు. ఆవొచ్చేస్తుంది మరో పది రోజుల్లో వచ్చేస్తుంది అంది. అరుణ సంబరంగా. ఆవుకి షెడ్ వేయించమని పురమాయించింది. రెండ్రోజులు శలవెట్టి షెడ్ వేయించాడు ఆనందరావు. "ఆవుకి ఎండుగడ్డి కావాలి రెండి ..అంది అరుణ. ఎనిమిది లీటర్ల పెట్రోలు తగలేసి స్కూటర్ మీద ఊరంతా తిరిగి ఓ మూల బండి మీద గడ్డి వేసుకుని పోతున్న వాడిని పట్టుకుని బ్రతిమాలి బామాలి నానా తంటాలుపడి ఎలాగైతేనేం గడ్డికూడా తెచ్చిపడేశాడు.

పదిరోజులు గడిచాక శుక్రవారంనాడు ఆవు వచ్చేసింది. అరుణ తెగకంగారు పడిపోయింది. శుక్రవారం సాక్షాత్ గోమహాలక్ష్మి ఇంటికి రావడం శుభప్రదం అని ఇల్లుకడిగి మామిడి మండలు తోరణాలు కట్టించి, గడపలికి పసుపు రాసింది. తను తలంటిపోసుకుని మొగుడికి పిల్లలకికూడా తలంట్లు పోసింది భర్తని శెలవు పెట్టమంది గానీ అతను విన్లేదు. ఆఫీసుకి వెళ్ళి పోయాడు. సాయంత్రం రాగానే ఇంటి వెనక్కి వెళ్ళి తను చచ్చిచెడి కట్టించిన షెడ్‌లో నిలబడి తను నానాగడ్డి కరిచి తెచ్చిన గడ్డిని గ్రేస్‌ఫుల్‌గా మేస్తున్న ఆవుని కుతూహలంగా చూశాడు ఆనందరావు. హమ్మయ్య. ఆవు వచ్చేసింది. ఇక రేపటినించీ తెల్లవారుజామున కమ్మని కాఫీ తాగచ్చు అని ఆశపడ్డాడు.

కానీ అతని ఆశ అడియాశ అయిపోయింది. తెల్లవారుజామునే పిండిపాల కాఫీతాగి "ఇదేమిటి ఈ కాఫీ ఇచ్చావేం? ఆవు వచ్చేసిందిగా. అన్న భర్తని చూసి నవ్వేసింది. అరుణ "అయో మయం మేళం ఎక్కడో! ఆవు చూడిది కదూ, మరో పదిహేను రోజులు పోతేగానీ పాలివ్వదు." అంది. గతుక్కుమన్నాడు ఆనందరావు. పాలివ్వని ఆవు మనకెందుకు అని అడుగుదాం అనుకున్నాడుగానీ మళ్ళ తెలివితక్కువ మొహం ఎక్కడాఅని భార్య మందలిస్తుందేమో అని మానేశాడు.

మర్నాడే ఆవు పాలు తీసేందుకు యాదగిరి అప్పాయింట్ చెయ్యబడ్డాడు. ఆవును చూసి మంచి క్లాసైన ఆవు అని మెచ్చుకున్నాడు' ఆవుకి కాస్త నలత చెయ్యగానే నాకు కబురు పెట్టండి. అనేసి వెళ్ళిపోయాడు. పది పన్నెండు రోజులు గడిచిపోయాయి. ఓనాడు పొద్దున్నే ఆఫీసుకి వెళ్తున్న భర్తని ఆపింది అరుణ. "వెళ్ళండి వెళ్ళి యాదగిరిని పిల్చుకురండి. "అంది కంగారుగా" ఈ వేళ మీరు ఆఫీసుకి వెళ్ళకండి. వెళ్ళి శలవు పెట్టేసిరండి." అని పురమాయించి వెళ్ళిపోయింది.

ఈసురోమంటూ బయలుదేరాడు ఆనందరావ్. యాదగిరికి చెప్పి, ఆఫీసుకి వెళ్ళాడు. బితుకు బితుకు మంటూనే ఆఫీసరు గారి గదిలోకి వెళ్ళాడు.

ఆనందరావు ఆఫీసరు పేరు దక్షిణామూర్తి ఆయన శ్రీమతి ఆనందలక్ష్మి. ఆ ఆనందలక్ష్మిగారు, ఈ దక్షిణామూర్తిగారిని చాకలాడు బట్టలు ఉతికేసినట్టు ఉతికేస్తూ వుంటారు. ఆవిడని ఏమీ అనలేక ఆ చిరాకంతా ఆఫీసులో చూపించేస్తూ వుంటాడు. ఆనందరావంటే ఆయనకి మహా మంట అందులో పాపం ఆనందరావ్ తప్పేమీలేదు. ఆనంద శబ్దంవినేసరికి ఆవిడే గుర్తువస్తుంది ఆయనికి తలుపుతీసుకుని లోపలి కొచ్చిన ఆనందర్రావుని గుర్రుగా చూసారాయన. తడబడిపోయి బుర్రవంచేసుకొన్నాడు ఆనందరావు.

"ఆ! ఏమిటి? ఏమిటిలా వేంచేశావు?" అని ప్రశ్నించాడు.

"సార్! నాకు ఒక్కరోజు లీవ్ కావాలిసార్!"

"కావాలా! చాలా సంతోషం. ఇదుగో ఇప్పుడే అనుకుంటున్నా! ఈ మధ్య వారం రోజులు అయిపోయింది. మా ఆనందరావ్ బాబు లీవ్ కోసం రాలేదేమిటా అని ఆశ్చర్యపోతున్నా! వచ్చావుకదా!

"అదికాదుసార్,"

"ఏది కాదయ్యా? ఈ నెలాఖరుకి ఇనస్పెక్షన్. మిగిలిన స్టాఫంతా తలఎత్తకుండా పని చేస్తుంటే నీకు శెలవు కావాల్సి వచ్చిందికదూ! నీ అంత ఇర్రెస్పోన్సిబుల్ ఫెలోని నా సర్వీస్‌లో



చూడలేదు." అని విరుచుకుపడ్డాడు.

"నేనైనా లీవ్ అడిగే వాడిని కాదు సార్. కానీ ఎమర్జెన్సీ. ఈ మధ్యనే మేము ఓ ఆవుని కొన్నాం. అదేమో ఇవ్వాళ ఈనేలా వుంది. అందుకే." అగ్ని పర్వతంలా మండిపడుతున్న దక్షిణా మూర్తిగారు మంచులా చల్లబడి పోయారు.

"ఏమిటీ? ఆవుని కొన్నావా?" అని అడిగారు సంభ్రమంగా.

"అవునుసార్!" వినయంగా చెప్పాడు.


"వెరీగుడ్. ఆవంటేనాకు ఓలెంత ఇష్టం. ఓ ఆవుని కొనుక్కొని కమ్మని పాలు తాగాలని ఎన్నాళ్ళబట్టి కోరిక నాకు. ఏదీ మా ఆనందం పడనిస్తేగా! మంచి పని చేసేవ్!" అని అభినందించారు.

'నిలబడే వున్నావేరా? టేక్ యువర్ సీట్?' అన్నాడు. కలయో వైష్ణవమాయయో అనికుంటూ కూర్చున్నాడు ఆనందరావు. ఆవుని గురించి వివరాలు అడిగాడు. అంతావిని సంతోషించాడు.

'ఆనందరావు. ఆవుజున్నుతింటే కాశీ వెళ్ళినంత పుణ్యంట. నాకు జున్నుపాలు తెచ్చిపెట్టాలయ్యా నువ్వు." అన్నాడు.

"తప్పకుండా సార్! తప్పకుండా తెస్తాను," మాటఇచ్చేడు ఆనందరావు.

"సర్లే వెళ్ళిరా! నెకేదైనా అవసరం వస్తే నాదగ్గరికిరా!" అన్నాడాయన ప్రసన్నంగా లేచి నిలబడ్డాడు ఆనందరావు. "మరి నాలీవ్ సార్!" అన్నాడు.



"అలక్ష అక్కర్లేదులేవయ్యా నాకు చెప్పావుగా చాల్లే" అన్నాడు ఆయన.

"ఆయనకి థాంక్స్ చెప్పి గాల్లోతేలిపోతూ ఇంటికి చేరాడు ఆనందరావు.

ఆ సాయంత్రం ఆవు ఈనింది. "అరుణా జున్నుపాలేనా?" అని అడిగాడు ఆనందరావు. "ఇప్పుడుకాదు. రేపొద్దున." అంది అరుణ.


ఆరాత్రంతా ఆనందరావుకి కలతనిద్రే. కలలో ఆఫీసరుగారు తనని ఆకాశానికెత్తేస్తున్నారు. మిగిలిన వాళ్ళని తిట్టిపోసి ఆనందరావుని చూసినేర్చుకోండి మీరంతా అనిసలహాలు ఇచ్చారు. తెల్లవారగానే లేచాడు ఆనందరావు.

యాదగిరి వచ్చి చిన్న బకెట్ నిండుగా పాలుతీశాడు. "అబ్బ ఎన్నిపాలో!" అంటూ గంతులు వేస్తున్న పిల్లల్ని కేకలేసింది అరుణ. "నోళ్ళు ముయ్యండి. దిష్టి తగులుతుంది" అని కసిరింది. జున్నుపాల పంపకం మొదలయింది. యాదగిరికి ఇవ్వాలి. ఇరుగుపొరుగుల ఇవ్వకపోతే, బాగుండదు. ఎదురింటి డాక్టర్‌గారు. ఎప్పుడెళ్ళినా ఫీజు చేసుకోనిస్తారు అవసరం అయినప్పుడల్లా మందు లిస్తారు. వాళ్ళకి ఇవ్వాలి. సరోజిని పిన్నిగారికి పంపించాలి. ఇలా వాటాలు వెయ్యగా ఆనందరావు యొక్క ఆఫీసరుగారి వాటా హార్లిక్స్ సీసాలో సగానికి తక్కువగా వచ్చాయి. "ఇంకా సీని ఇస్తావా అరుణా మరీ తక్కువ వున్నట్లున్నాయి." అన్నాడు ఆనందరావ్. "చాల్లెండి ఏదో మీరు మాటిచ్చారని ఇచ్చానుగానీ పాలుచాలవు. అయినా జున్నుపాలు కిలోలు కిలోలు కావాలంటే ఎక్కడ దొరుకుతాయి?" అంది అరుణ.

అదీ నిజమే అనుకుంటూ నీట్‌గా తయారై స్కూటరేసుకుని ఆఫీసరుగారింటికి బయలుదేరాడు. వరండాలోనే కూర్చుని వున్నారు దక్షిణామూర్తిగారు. పొద్దున్నే స్నానంచేసి బ్రేక్‌ఫాస్ట్ లాయిదావేసి కడుపునిండా జున్నుతిని ఆఫీసుకి వెళ్దామనే ఆలోచనలో వున్నారు. ఆనందరావుని చూడగానే ముఖం ఇంత చేసుకుని "రావోయ్ రా!" అంటూ సాదరంగా ఆహ్వానించారు. కుర్చీ చూపించారు. కాఫీ ఇప్పించారు. సాధకబాధకాలు అడిగి తెలుసుకున్నారు. "పాలేవి" అన్నారు ఆఖరున.

"ఇవిగో సార్" అంటూ సంచీలోంచి సీసాతీశాడు ఆనందరావ్. అసలే ఆకలిమీదున్నాడేమో ఆయనకి ఆపాల క్వాంటిటీ చూసేసరికి చిర్రెత్తు కొచ్చింది "ఏవిటయ్యా! ఏవిటిదీ? ఈ పాలేవిటి? ఏంజేసుకోను వీటిని? పంచామృతాలల్లో కలుపుకొని అభిషేకం చేసుకోనా? ఖుద్దిలపోతే సరి! యూస్ లెస్ ఫెలో. అయితే ఆఫీసు పనేకాదు ఇంటి పనికూడా ఇలాగే తగలబెడతావన్నమాట నువ్వు!" అంటూ దులిపేశాడు.

ఆశలన్నీ అడియాశలై పోగా ఇంటి ముఖం పట్టాడు ఆనందరావ్. అయినా అతని కష్టాలు తీరలేదు. ఆఫీసుకి వెళ్ళగానే పిలిపించాడు ఆఫీసరుగారు. కాసేపు తిట్టి పంపించాడు. ఆ తరువాత కూడా అరగంటకోసారి పిలిపించి చెరిగేస్తున్నాడు. చేసిన పని ఎందుకు చేశావ్ అని అడుగుతున్నాడు. చెయ్యనిపని ఎందుకు చెయ్యలేదు అని అడుగుతున్నాడు. ఆఫీసులో అందరూ అతని వంక జాలిగా చూడ్డం మొదలెట్టారు. ఈ అవస్థకి తట్టుకోలేక జ్వరం పెట్టేసుకున్నాడు ఆనందరావ్. అరుణతో తన అవస్థ చెప్పుకుంటే సొల్యూషన్ చెప్పింది. ఆసలహాప్రకారం మర్నాడు పొద్దున్నే తేరు పాలు తీసికెళ్ళి ఆఫీసరుగారికి సమర్పించుకొన్నాడు. ఆయన లోలోపలే ఆనందించాడు. "ఊ! సర్లే. ఇలా అప్పుడప్పుడు తెచ్చి ఇస్తూ




వుందు" అన్నాడు అమ్మయ్య అనుకున్నా ఆనందరావ్.

ఆనందరావు ఇంట్లో పాలసమస్య తీరిపోయింది. వేకువనే కమ్మటి కాఫీ అందుతుంది అతనికి. పొద్దున పూట బ్రేక్‌ఫాస్ట్ తొల గించబడి దాని స్థానాన తలాగ్లాసూ పాలు ప్రవేశ పెట్టబడ్డాయి. ప్రతిపూటా లంచ్‌కి పాలతో చేసిన వంటకం, మధ్యాన్నం టిఫెన్ పాలతో స్వీట్ లేదా పెరుగుతో హాట్. రాత్రి పూట మళ్ళీ తలా పెద్దగ్లాసు పాలు. పుష్టిగా పాలుతాగుతుంటే ఇక మనకు ఏవ్యాధు లురావు అని ఆనందపడింది అరుణ. కానీ సంతోషం ఎక్కువ కాలం నిలవలేదు. త్వరలోనే అందరికీ వెగటు పుట్టింది. పాల గ్లాసు చూడగానే బావురుమని ఏడుస్తున్నారు పిల్లలు. వాళ్ళలా పైకి ఏడవలేక లోలోనే ఏడుస్తున్నాడు ఆనందరావు. వీళ్ళ ముగ్గురినీ అదిరించి బెదిరించి పాలు తాగించేసరికి నీరసం వచ్చేది అరుణకి. పాలు తాగలేక సింకులో పోసాగింది అరుణ.

ఓనాడు తనఇంటికి వచ్చిన సరోజ పిన్నితో తన గోడు వెళ్ళబోసుకుంది. అంతావిని నవ్వేసింది పిన్ని. "ఓసిపిచ్చిమొహమా తెలివితేటలు బొత్తిగా లేవేనీకు!" అంటూ ఓసలహా చెప్పేసింది ఎగిరిగంతేసింది అరుణ.

ఆరాత్రి అత్యంత ప్రేమతో తన పక్కనచేరి "ఏవండీ మీతో ఓ విషయం మాట్లాడాలండీ!" అంటున్న అరుణ వంక భయం భయంగా చూశాడు ఆనందరావు. ఏదో ప్రమాదం ముంచుకొస్తోంది మళ్ళీ అతని గుండె గతుక్కుమంది. "నాకు నిద్దరొస్తోంది!" అని తప్పుకుందామని ట్రై చేశాడుగానీ వీలవలేదు.

ఈ ఆవుతో చెడ్డ చిరాకుగా వుందండీ! లీటర్లకి లీటర్లు పాలిచ్చేస్తోంది. ఎన్నని తాగుతాం." అంటూ సమస్య చెప్పింది. "ఓస్ అంతేకదా! మనం తాగలేకపోతే మిగిలినవి పనిమనిషికి ఇవ్వు. కాపీని రిక్షావాడికివ్వు." అని పరిష్కారం సూచించాడు. "ఇంకా నయం బోలెడంత డబ్బుపోసి ఆవుని మేపి పాలుదానం చేస్తే మన కెంత నష్టం?" అనికొట్టిపారేసింది మరైతే ఏంచేద్దాం సలహా అడి గాడు సంబరంగా ఉపాయం చెప్పింది అరుణ. అదిరిపడ్డాడు ఆనం దరావు. "నీకేమైనా మతిపోయిందా!" అన్నాడు. నీమాటవిననుపో కసురుకున్నాడు. బ్రతిమాలింది బామాలింది. చివరకు కళ్ళనీళ్ళు పెట్టుకుని సరే కానివ్వండి. మీకులేని సంసారతాపత్రయం నాకెం దుకు? రేపటినుంచి అన్నీ మీరేచూసుకోండి. ఏదో వేళకింత వండి పెట్టి నోరుమూసుకొని వూరుకుంటాను. అనేసి పక్కకి తిరిగి పడు కుంది అరుణ. హోమ్ మినిష్టర్ అలా హఠాత్తుగా రాజీనామా చేసే సరికి కాళ్ళూచేతులూ ఆడలేదు ఆనందరావుకి. "అదికాదు అరుణా మరేదైనా మార్గంఆలోచించు." అన్నాడు బ్రతిమాలుతూ. దీనికిదే మార్గం అంది అరుణ.

"కానీ నాదగ్గరికి అప్పచెప్పు ఈ పని!" అని సలహా ఇచ్చాడు.

"ఎందుకు! మళ్ళీవాడు కమీషన్‌కొట్టడానికా?" అని ఎదురు ప్రశ్నించింది.

"నాకు మొహమాటంగా వుంది." అని వాపోయాడు.

"ఇందులో మొహమాటం ఏవుంది? మన పన్లు మనం చేసు కోటంలో తప్పేముంది?" ఎదురు ప్రశ్నించింది.

సరేననక తప్పలేదు ఆనందరావుకి "నాకు తెలుసమ్మా! మా ఆనంద్ ఎంత మంచివాడు! అని పొగిడేసింది అరుణ.

ఆ రోజే ఫస్ట్ తారీకు. తెల్లవారుజామున, నిశ్చింతగా నిద్ర పోతున్న భర్తని లేపింది అరుణ." అబ్బ ఏవిటరుణా?" అన్నాడు ఆవులిస్తూ.

"లేవండి ఇంకా పడుకుంటే ఎలా? వాళ్ళకి ఆలస్యం అయి పోదూ!" అంటూ లేపి కూర్చోబెట్టింది. హఠాత్తుగా గుర్తొచ్చింది ఆనందరావుకి ఆ వేళే ఫస్టు. దుఃఖం ముంచుకొచ్చింది. దీనంగా అరుణవంక చూశాడు. రెక్కపుచ్చుకుని లేవదీసింది అరుణ. వేడి కాఫీ ఇచ్చింది. తలదువ్వింది. షర్ట్ బటన్స్ పెట్టింది. స్టీల్ పాల కేను చేతికి అందించింది. పదండి అంది. బలిపశువులా బయటికి వచ్చాడు ఆనంద్‌రావు. స్కూటర్, స్టాండ్ తీసి గేటుదగ్గరికి తీసు కొచ్చాడు.

"నువ్వేమైనా చెప్పు. ఇంతబ్రతుకూ బ్రతికి చివరికి పాలవాడినై పోయానే అని బాధగావుంది అరుణా!" అన్నాడు దీనంగా,

"చాల్లె వూరుకోండి. మిమ్మల్ని చూసి పాలవాడని ఎవరం టారు? ఆ విజయ్ సూపర్ స్కూటర్, ఆ స్టీలు పాలకేనూ ఎంత ఠీవిగా వున్నారు! ముద్దొచ్చేస్తున్నారు. మరీ బొత్తిగా రోడ్డుమీద రొమాన్సు బాగుండదని వూరుకున్నానే గానీ లేపోతేనా! అంటూ కొంటెగా నవ్వింది అరుణ,

ఐస్ అయిపోయి ఒకే కిక్‌లో స్కూటర్ స్టార్టు చేసుకుని దూసుకుపోయాడు ఆనందరావ్. "వాళ్ళిల్లు గుర్తుందిగా వాకిట్లో జాజిపందిరి వుంటుంది. పోతే మాధవరావుగారిది ఆ పక్కిల్లే." అరుణ కేక గాలిలో కలిసిపోయింది.

అరుణ చెప్పిన గుర్తులప్రకారం గమ్యంచేరాడు ఆనందరావు స్కూటర్ స్టాండువేసి గేటుతీసుకుని లోపలికి వెళ్ళాడు. నేమ్‌ప్లేట్ వినిపించింది. చచ్చేంత మొహమాటంగా వున్నా తప్పదు కాబట్టి కాలింగ్‌బెల్ నొక్కాడు. రెండునిముషాల తరువాత తలుపు తెరుచు కుంది. లుంగీ, రేగిపోయిన తల, నిద్రమత్తుగా కనిపించాడు. ఆ ఇంటి యజమాని చిన్నగా నవ్వి "ఐయాం ఆనందరావ్" అని పరిచయం చేసుకోబోయాడు ఆనందరావ్. కానీ అతనా అవకాశం ఇవ్వలేదు. "లక్ష్మీ పాలవాడొచ్చాడు" అని కేకేసి వెళ్ళిపోయాడు. ఏడుపొచ్చింది ఆనందరావుకి. తలొంచుకుని భార్యని తిట్టుకున్నాడు. మరోరెండు నిముషాల తరువాత ఆ ఇల్లాలు వచ్చింది. "చాలా ఎర్లీగా వచ్చేశారే! అవును మళ్ళీ ఆఫీసుకి వెళ్ళాలిగా మీరు!" అని ఆదరంగా పలకరించింది. "అరుణగారు ఏంచేస్తున్నారు!" అని అడిగింది. తలొంచుకుని ఆవిడకి సమాధానం చెప్పేసి పాలుపోసేసి అక్కడినించి బయటపడ్డాడు ఆనందరావు. పాలుతీసుకుని లోపలి కొచ్చిన భార్యతో "ఆ మనిషి చూడు ఆ వాలకం చూడు. ఆబట్టలు ఆ వాచీ, ఆ స్కూటరు ఎంత దర్జాగా వున్నాడో. చూస్తూంటే. మనకన్నా వాళ్ళ పనే బాగుంది." అన్నాడు ఆ ఇంటాయన.



"చాలెండి. ఆయన మామూలు లవాడుకాదు. ఏ. జీ. ఆఫీసులో ఉద్యోగం ఆయనకి. ఇది సైడ్ బిజినెస్" అంది ఆవిడ.

"నిజంగా!" అంటూ ఆశ్చర్యపో నాను.

"అవును. ఎందుకంత ఆశ్చర్యం లక్షణంగా ఎరియర్స్ డబ్బుతో ఆవుని కొన్నాడు. దానిమీద బోలెడంత సంపాదన. చూసి నేర్చుకోండి. ఆవదం జిడ్డుమొహం క్కడా!" అనేసి వెళ్ళిపోయింది.

అక్కడినించి పక్కింటికి వెళా ను ఆనందరావు. అదే మాధవరావుగారిల్లు తలుపు తీసేవుంది. ఆ వాకిట్లో నీళ్ళు చల్లుతుంది. ఇతన్ని చూడగానే ఆ చెంబు అ డ పెట్టి చిరునవ్వుతో ఆహ్వానించింది. యోగక్షేమాలు అడిగింది గిన్నె తీసుకువచ్చింది. "రేపటినించి మరో రెండుపావులు ఎక్కు తీసుకుంటాను. అరుణ గారికి చెప్పండి" అంది. "అలాగే" తలఊపి ఆవిడవంక ఆశగా చూ డు ఆనందరావు.

"మీర అనుకోనంటే చిన్న రిక్వెస్టు" అన్నాడు.

"ఏమిటది?" అనుమానంగా అడిగి ది ఆవిడ.

"నేనోసారి ఆ పేపరు చూడనా?" మెట్లమీద పడేసి ఉన్న పేపరువంక ఆశగా చూస్తూ అడిగాడు.

"ఓస్. దానికేంభాగ్యం. మహ జులా చదువుకోండి." అందావిడ. ఆదరంగా. అంతేకాదు గా జ్ కుర్చీతెచ్చి మెట్ల పక్కనే వేసింది. థ్యాంక్యూ అంటూ కురీ లో కూర్చుని పేపరులో లీనం అయిపోయాడు ఆనందరావు.

మాటలువిని బయటికి వచ్చిన మాధవరావు పేపరు చదువుకుంటున్న ఆనందరావుని అతనికి న వ్వుతూ కాఫీ అందిస్తున్న అర్ధాంగి సుజాతనీ మార్చి మార్చి చూశాడు "ఎవరితను?" అన్నట్లు కళ్ళెగరేశాడు. అతనెవరో చెప్పిండి ఆవిడ ఆశ్చర్యంగా చూశాడాయన. నమ్మశక్యం కాలేదు. అతనలా చూ స్తుండగానే పేపరు చదవడం ముగించి ఆవిడకి మరోసారి థాంక్స్ ప్పేసి ఆయనవంక చూసి చిరునవ్వు నవ్వేసి వెళ్ళిపోయాడతను. చి నవ్వుతో సాగనంపింది సుజాతగారు. ఇదంతా చూస్తుంటే ఆయన చిర్రెత్తుకొచ్చింది.

"ఏవిటీ ఇది? ఎవడు వాడు? వీడు" అన్నాడు గుర్రుగా.

"ఏమిటామాటలు మంచీ మర్యాద లేకుండా వాడు వీడు అంటారేం? అతను అనండి. చెప్పానుగా మనకు పాలు తెస్తారు అని. అని ముగ్గేసుకోసాగింది సుజాత.

"అదే? అదేనే నేను అడిగేది. త పాలవాడిని ఎందుకు మానిపించావ్. మాన్పిస్తే మానిపించావ్ ఈ పాలవాడేమిటి? ఈ గోల ఏమిటి? పాలవాడైతే పాలు తీసుకుని పంపెయ్యక కుర్చీవేసి పేపరిచ్చి, కాఫీ ఇచ్చి అల్లాడి మర్యాదలు చెయ్యడం ఏమిటి?" అంటూ గుర్రుగా అడిగాడు.

విసురుగా లేచింది ఆవిడ. "దిక్కుమాలిన అనుమానం జబ్బు ఎప్పుడో పెళ్ళై పదిహేనేళ్ళు అయినా ఈ రోగం పోలేదు మీకు. ఛీ." అని విసుక్కుని పన్లో మునిగిపోయింది.

మొదటిరోజు పాలవాడిగా తన బాధ్యతను నిర్వర్తించి ఇంటికి చేరాడు. ఆనందరావు నాలుగురోజులు తిరక్కుండానే ఆఫీసులో అందరికీ తెలిసిపోయింది ఈ విషయం "అందగాడే అమ్మమ్మా చక్కని పాలవాడు!" అంటూ ఏడిపించింది కొలీగ్ శైలజ. "ఏవిటానందరావ్ ఇది! దీనికంటే ఏ ఇన్‌స్టాల్‌మెంటులో బట్టల బిజినెస్సు మొదలు పెట్టకపోయావా? డిగ్నిఫైడ్‌గా వుండేదిగా" అన్నారు మగ స్నేహితులు. చచ్చేంత చిన్నతనం వేసింది అతనికి.

ఆఫీసులో బాధఅలా వుంటే మాధవరావుగారి ఇంటికి వెళ్ళటవటం మరో బాధగా తయారైంది. ఇతను వాళ్ళింటి కెళ్ళేటైము పేపరొచ్చేటైము ఒక్కటే. పేపరు ఒక వ్యసనం ఆనందరావుకి. చదవకుండా వుండలేడు. మాధవరావు ఓ అనుమానపిశాచి. ఈహీరోలాటి పాలవాడిని మాన్పించాలని ఎంత ప్రయత్నించినా భార్యామణి వినడంలేదు. ఇతడిని నేను మాన్పించను నువ్వు ఏగంగలో దూకుతావో నీఇష్టం అని తెగేసి చెప్పింది. తెల్లారగానే లేచి వాకిట్లో కూర్చుంటాడు ఆయన. పేపరుచదివే మిల్క్‌మెన్ వైపు, పనిచేసుకునే బెటర్ హాఫ్ వైపూ మిర్రి మిర్రి చూస్తూ కూర్చుంటాడు. ఒళ్ళు మండిపోం .

"పొద్దునే ముగ్గులేసుకు ఛస్తావేం? లోపలికి అఘోరించు" అని భార్యని తిడతాడు.

ముగ్గులు పొద్దున్నే వేసుకు ఛావక మిట్టమధ్యాన్నం వేసుకు ఛస్తానా? పని సుకుంటున్నాను లోపలికి అఘోరించను? మీరే అఘోరించండి. అని కసిరింది ఆవిడ ఇంకేం చెయ్యలేక ఆ పాలవాడిని నమిలేసేట్లు చూసేవాడు ఆయన.


ఈ బాధల్ని భార్యదగ్గర వెళ్ళబోసుకుంటే తేలిగ్గా తీసి పారేసింది అరుణ. సింగినాం. ఊళ్ళోవాళ్ళ మాటలన్నీ లెక్కజేస్తే ఇకఅయినట్లే. మనం పచ్చగా వున్నామని ఏడుపు వాళ్ళకి. చెవినీ విన్నట్లు వూరుకోండి అనేసింది. మరోసారి బరువుగా నిట్టూరాడు. ఆనందరావు. ఓ నాలుగునెలలు గడిచిపోయాయి. ఆవేళ ఆఫీసుకి వెళ్ళగానే ఆఫీసరుగారి పిలుపు వచ్చింది. వెంటనే ఆయన దగ్గరికి పరుగెట్టాడు ఆనందరావ్. అతని నమస్కారాన్ని హుందాగా స్వీకరించాడు ఆయన.

"చూడు మా అమ్మాయి రేప్రొద్దున క్రిప్లాకి ఊరికెళ్తోంది. తెల్లవారు జామునే ఓశేరు పాలు తెచ్చిపెట్టు. కాగబెట్టి ఫ్లాస్కులో పోసి తీసికెళ్తుంది. పసి పిల్లాడికి కావాలి" అన్నాడు బుర్రూపాడు ఆనందరావ్. కళ్ళ జోడులోంచి గుర్రుగా చూశాడాయన.

ఏవిటి? ఏంటదీ? బుర్రూపడం! తెస్తానవా? తేననా? అయినా నాకు తెలీక అడుగుతాను అవసరం అయితే నోట్లోంచిమాట ఊడి పడదేం నీకు?" అని కసిరాడు, బెదిరిపోయాడు ఆనందరావ్.

"తెస్తానుసార్. షూర్ ఐవిల్ బ్రింగ్" అని రెండు భాషలలోనూ చెప్పేశాడు.

ఇక్కడ అతనలా మాటిచ్చిన సమయంలో అక్కడ యాదగిరి ఏడ్చుకుంటూ అరుణ దగ్గరికి వచ్చాడు "మా మామ చచ్చిపోయాడు. ఊరికెళ్ళాలి నాల్రోజులురాను. అనేసి మరోసారి ఇచ్చే ఓ రెండొందల రూపాయలు తీసుకుని వెళ్ళిపోయాడు.




సాయంత్రం ఇంటికెళ్ళగానే "అరుణ రేపొద్దునే పాలుతీసి కెళ్ళి మా ఆఫీసరుగారికి ఇవ్వాలి. గుర్తుచెయ్" అన్నాడు.

"ఏడ్చినట్టుంది అభంలో కుంభం ఆదివారంలో సోమవారం ఇప్పుడే అన్నీను అని విసుక్కొని పాలవాడి వైనం చెప్పి "సర్లెండి అలాగే పట్టుకెళ్దురుగాని." అనిహామీ ఇచ్చింది. కాఫీ ఇచ్చి "పదండి పాలుతీద్దాం" అంది తత్తరపోయాడు ఆనందరావు. 'నేనా నాకురాదు!' అనేశాడు వెంటనే.

'మీకురాదని నాకుతెలుసు నాకొచ్చు మీరుదూడని పట్టుకోండి చాలు!' అంటూ అతడిని లేవదీసింది. ఇద్దరూ ఆవుదగ్గరికి వెళ్ళారు. ఆనందరావుకి దూడనిచ్చి తను ఆవుదగ్గరికి వెళ్ళింది అరుణ. ఇలా చెయ్యొచ్చో లేదో ఏడిమని తన్నింది ఆవు.

ఆనందరావ్ కాలేజీ డేస్‌లో మంచి స్పోర్ట్స్ మేన్. క్రికెట్ బాగా ఆడేవాడు. ఫీల్డింగ్ పెట్టింది పేరు. తనస్థానంలోనేకాక అటు ఇటూ ఎటు బాల్ పోతున్నా ఎగిరి పట్టేవాడు ఇప్పుడు అలాగే తనకేం అని వూరుకోకుండా దూడనొదిలేసి గాల్లోకి లేచిన అరుణని పట్టుకోబోయాడు. హి ట్రైడ్ హిజ్ లెవల్ బెస్ట్. బట్ కాచ్ డ్రాప్డ్.

ఇరుగుపొరుగులు గుమికూడారు. సానుభూతి చూపించారు. డాక్టర్‌గారు తక్షణం వచ్చేశారు. పరిక్షచేసి చూశారు. ఈ పూటచూద్దాం. తగ్గకపోతే రేపు ఎక్స్‌రే తీయిద్దాం." అనేసి, పెయిన్‌కిల్లింగ్ టాబిలెట్స్ఇచ్చి అయోడెక్స్ రాయమని సలహాఇచ్చి వెళ్ళిపోయారు.

అయోడెక్స్ సీసాపుచ్చుకు పత్నీ సేవలో మునిగిపోయాడు, ఆనందరావు "నువ్వు లక్షచెప్పు ఆ ఆవుకి బొత్తిగా విశ్వాసం లేద రుణా లేపోతే ఇంత డబ్బుపోసి కొన్న నిన్ను తంతుందా!" అని సానుభూతి చూపించాడు. కొరకొర అతని వంక చూసింది అరుణ. "ఊ? సర్లేండి! లేచివంటపని చూడండి!" అని కసిరింది. ఉసూరుమంటూలేచి వంటింట్లోకి నడిచాడు.

కుక్కర్లో బియ్యం కడిగిపడేసి బంగాళాదుంపలు తరిగి ముక్కుల్లో పడేసివచ్చి వార్తలు చూస్తూకూర్చున్నాడు. వార్తలుపూర్తయ్యేక ఢమామని శబ్దం వచ్చేసరికి పరిగెట్టాడు. కుక్కర్ సేఫ్టీ వాల్వ్ లేచిపోయింది. అన్నం అమితప్రీతుగ్గా వెళ్ళి ఇంటి కప్పుకి అతుక్కుంది. బంగాళాదుంపలు లక్షణంగా మాడిపోయాయి. ఈ డ్రామా అంతా పిల్లలద్వారా తెలుసుకున్న అరుణ మొగుణ్ణి తిట్టిపోసింది. తిట్లు తినేసి కారేజి పుచ్చుకుని పిల్లల్ని వెంటబెట్టుకుని హోటల్‌కి పోయేడు. అరుణకి అన్నంతెచ్చి దగ్గరుండి తినిపించాడు. ఇక పడుకో అనేసి నిక్షేపంలా పడుకున్నాడు.

అరుణకి మాత్రం నిద్రపట్టడంలేదు కాలినెప్పి ఒకవైపు. ఆవు సమస్య మరోవైపు ఆలోచించగా ఆలోచించగా తెల్లవారుజామున మార్గం కనిపించింది. వెంటనే పడుకుని గుర్రెట్టి నిద్రపోతున్న భర్తని లేపేసింది. ఏంచెయ్యాలో ఆదేశించింది.

లోలోపల ఏడ్చుకుంటూ స్కూటరేసుకుని అరుణ చెప్పిన సత్యమూర్తిగారింటికి వెళ్ళాడు. తలుపుతట్టి తనొచ్చిన పనిచెప్పాడు, "సరే కాసేపు కూర్చొండి మరో గంటాగి వస్తాడు మస్తాన్" అనేసి లోపలికెళ్ళిపోయారు వాళ్ళు. అక్కడ కూర్చోదగిన పదార్థం ఏమీ లేకపోబట్టే నిలబడే వుండి పోయాడు ఆనందరావ్. అరగంట తరువాత వస్తాడన్న మస్తాన్ గంట తరువాత వచ్చాడు. వెంటనే వాడి వెంట పడ్డాడు ఆనందరావు.

నేనెలా వస్తాను? హమ్‌కుకామ్ హై! అనేసి లోపలికెళ్ళిపోయాడు మస్తాన్. పాలుతీసేసి బయటికి రాగానే అతడిని ఆపేసి కాళ్ళవేళ్ళ పడి బతిమాలి ఎలాగైతేనేం ఒప్పించగలిగాడు ఆనందరావు.

అచ్చాఠీక్ హై పెహెలేమేరా దూద్‌బాంట్‌నేదో ఫిర్ ఆవూంగా తూ అప్‌నా స్కూటర్ నికాలో!" అని అర్థరేశాడు మస్తాన్. బుద్ధిగా బుర్రూపి స్కూటర్ స్టాండుతీసి స్టార్ట్‌చేశాడు ఆనందరావు. తన పాలకేన్లతో వెనకసీట్లో బైఠాయించాడు మస్తాన్. "సీధాచలో యహారైట్ ఘుమో ఇక్కడాగు." అని ఆదేసిస్తూవుంటే అతడు ఆగమన్నదగ్గర ఆగుతూ, సాగమన్నవైపు సాగుతూ మస్తాన్ వాడికగా పాలుపోసే ఇళ్ళకి అన్నింటికి వెళ్ళి కొన ఊపిరితో పొద్దున్న తొమ్మిది గంటలకి మస్తాన్ సమేతంగా ఇంటికి చేరాడు. పాలుతీసేసి "సాయంత్రం రావాలంటే జల్దీఆవ్ సాబ్. జల్దీదూద్ బాంట్‌కే ఆయేంగే అన్నాడు మస్తాన్. బుర్రూపి మళ్ళీవాడిని స్కూటర్‌మీద కూర్చోబెట్టుకుని సత్యమూర్తిగారింట్లో దించివచ్చేశాడు.

పదిగంటలైంది పిల్లలకి పాలిచ్చి భార్యకి కాఫిఇచ్చి ఆవిడని హాస్పటల్‌కి తీసుకెళ్ళాడు. ఎక్స్‌రేతీసి ఫ్రాక్చర్ కాదు. మజిల్ స్ట్రెయిన్ అన్నారు. "తగ్గటానికి ఓ వారం రోజులు పడుతుంది. అనికూడా అన్నారు. ఈతతంగం అంతా ముగిసేసరికి మధ్యాహ్నం రెండైంది. ఇంటికొచ్చి మళ్ళీ హాస్పిటల్ కెళ్ళి కారియర్‌తెచ్చి భోజనాలు ముగించేసరికి మూడైంది. అమ్మయ్య అనుకుని బట్టలు మార్చుకోబోతున్న భర్తనువాదించింది అరుణ "మరో అరగంటాగి మస్తాన్‌ని తీసుకురావాలిగా! ఈ భాగ్యానికి మళ్ళీడ్రస్ మార్చుకోడం ఎందుకు?" అంది.


దుఃఖం ముంచుకొచ్చింది. ఆనందరావుకి. "వాడు వెధవ అరుణా వాడివెనకాల కూర్చుని ఇల్లిల్లూ తిరగాలంటే చచ్చేంత మొహమాటంగా వుందినాకు." అన్నాడు దీనంగా!

"బావుంది. సర్దుకుపోవాలి మరి! అవసరం వాడిదా?" అని తేలిగ్గా కొట్టి పారేసింది అరుణ.

విధి ఖర్మమా అనుకుంటూ బయటికి వచ్చి స్కూటర్ తీస్తున్న ఆనందరావ్ గేటు శబ్దం విని తలెత్తిచూశాడు. శోభనం రాత్రి పాలగ్లాసు చేత పుచ్చుకుని వచ్చిన భార్యనిచూసి అంత ఆనందించలేదు. ఉద్యోగం ఆర్డర్ చూసుకుని కూడా అంత సంతోషపడలేదేమో. పొత్తిళ్ళలో పిడికిళ్ళు బిగించి పడుకున్న తన తొలి బిడ్డను తొలిసారి చూసికూడా అంత ఆనందించి వుండడు.

స్కూటలొదిలేసి నాలుగంగల్లో గేటుదగ్గరికివెళ్ళి అమాంతం కావిలించేసుకున్నాడు యాదగిరిని. "యాదగిరీ నన్నొదిలి వెళ్ళకు నిన్నొదిలి నేను బతకలేను." అన్నాడు గద్గద కంఠంతో.

తను నమస్కారం పెడితే పలకరింపుగా నవ్వేయడం తప్ప



వలకరించి ఎరగని అయ్యగారు అంత ప్రే మగా తనని కావిలించేసుకునేసరికి తెల్లబోయాడు యాదగిరి. అతని క్కడాదుఃఖం వచ్చింది. "వెళ్ళనులేసాబ్. ఏడవకు" అని ఓదార్చా ు. లోపలికొచ్చి పరిస్థితి చూసి చాలాబాధపడ్డాడు.


"అర్రెర్రె. ఎంత నష్టం వ ంది. పరుగున వెళ్ళానా? తీరాచూస్తే పోయింది, మా మావకాదు, ఇంటి దగ్గరుండే మరో యాదగిరి గాడి మావ వెంటనే వచ్చేశాను. అనేసి డ్యూటీలో జాయిన్ అయిపోయాడు. గుండెమీద చెయ్యివేసు ని నిద్రపోయాడు ఆనందరావ్.

మర్నాడు. ఆఫీ ళ్ళాడు. ఇ ని చూడగానే 'నిన్న ఏ మయ్యావ్! ఆఫీసరుగారు నీకోసం కనీ ం వందసార్లు అడిగారు" అన్నారు అందరూ! అంతలోనే కబురొ ్చింది. లోపలికెళ్ళాడు. సీట్లో కూర్చుని గోధుమత్రాచులా బుసకొ తున్న బాస్‌ని చూడగానే అదిరిపడ్డాడు ఆనందరావు. అప్పుడు ర్తొచ్చింది ఆ విషయం మరుక్షణం వెన్నులోంచి వణుకు పుట్టు చ్చింది. మలేరియా పేషెంట్‌లా ఊగిపోసాగాడు.

"నీకేం చెప్పాను" గద్దించాడు ఆయన.

"అదికాదుసార్. నిన్న సడన్‌గా మా మావగారి పాలవాడు చచ్చిపోయేడండీ. మా అవిడేమో పా తీద్దామని వెళ్ళి ఆవుని తన్నిందండీ. ఆవుకి కాలిరిగితే హాస్పిటల్ తీసుకెళ్ళాను." అన్నాడు తడబడిపోతూ.

ఏమిటీ? మీ మామగారి పాలవాడు చచ్చిపోయేడా! మీ ఆవిడ ఆవుని తన్నిందా? ఏంటయ్యా? ఏవిటీ! టసలూ? నీ వ్యవహారం



నాకేం అర్థం కావ లేదు. అసలు ఏవిటి? ఏవిటి నీ ఉద్దేశ్యం? ఏవిటీ అంటా? ఏ నన్ను చూస్తుంటే నీకేం తమాషాగా వుందా? నా దగ్గర కేకలే ా? "ఆహా? ఊరుకుంటూ వుంటే మితిమీరి పోతున్నావ్? చ " అంటూ మొదలెట్టి ఉతికి పారేశాడు దక్షిణా మూర్తిగారు. ఆ గంట సేపు చెరిగేసి గెట్ అవుట్ అన్నాడు ఫైనల్‌గా.

బ్రతుకు వుడా అంటూ బయటపడి తిన్నగా ఇంటికెళ్ళి పోయాడు ఆనం ావ్. కాసేపటికి ఫెటున జ్వరం వచ్చింది. ఎదురింటి డాక్టరు రు టెస్ట్‌చేసి సైక్రియాటిస్ట్ దగ్గరికి తీసుకెళ్ళారు. ఆయన టెస్ట్‌చేసి సు పేరెత్తితే అదిరి పడుతున్నాడు కుర్రాడు. ఈ జబ్బుని "ఆ సయా పీక.సొకియా" అంటారు. ఓ నెల్లాళ్ళు సెలవు పెట్టి ఇం పడుకోమనండి అన్నాడు. అలాగే లీవ్ లెటర్ పంపించేశారు.

ఓ పది రోజుల తరువాత స్నేహితుడిని పరామర్శించడానికి కొచ్చాడు ఆనందరావ్ కొలీగ్ మూర్తి. మామూలు మాటలయ్యాక "ఆనందరావ్ ఓ గుడ్ న్యూస్! దక్షిణామూర్తి గారికి ట్రాన్స్ఫర్ అయిపోయింది" అన్నాడు హఠాత్తుగా, ఆనందంతో పిచ్చివాడై పోయాడు ఆనందరావ్! "నిజం? ఎప్పుడూ? ఎప్పుడెళ్ళిపోతాడు ఈయన?" అని అడిగాడు.

"వెళ్ళిపోయాడుకూడా! అంతా సడన్‌గా అయిపోయింది. ఆర్డర్ పుచ్చుకుని దిగిపోయాడు రిలీవరు. వెంటనే చార్జి ఇచ్చేశాడు ఈయన. అప్పటికి అప్పుడే ఫేర్‌వెల్ అరేంజ్ చేసేశాం" అన్నాడు మూర్తి.

"అమ్మయ్య పీడా వదిలింది! కొత్తాయన ఎలావున్నాడు?" అడిగాడానందరా "ఆ! నామొహం మనతాతలాంటివాడు. వచ్చిన రోజే అందిరినీ దదదలాడించేశాడు. వచ్చేనెల ఫామిలీని తెస్తాను. పనిమనిషి ఎక్కడ దొరుకుతుంది. పిల్లలకి ఏ స్కూల్ మంచిది? మా అమ్మాయి రత నాట్యం, వీణా నేర్చుకుంటోంది. ఇక్కడెవరు నేర్పుతారు. కనుక్కోండి. అంటూ అదర గొట్టేశాడు. వాళ్ళావిడ ఏదో పేషెంట్ ప్యూర్ మిల్క్ కావాలిట ఆవిడకి. ఎక్కడ దొరుకుతాయి అ అడిగాడు. నీ గురించి చెప్పాం. వివరాలు చెప్పాడు మూర్తి పాతాళానికి కుంగిపోయాడు ఆనందరావ్. అతని నీరసం గమనిం నేను వెళ్ళొస్తా టేక్‌రెస్ట్" అనేసి వెళ్ళిపోయాడు మూర్తి.

ఆ రాత్రంతా నిద్రే లేదు ఆనందరావుకి. ఒకటే పీడకలలు, తెల్లవారకుండానే వచ్చి పక్కనే కూర్చుంది అరుణ. విష్‌యూమెనీ హాపీ రిటర్న్ ఆఫ్ ది డే" అని విష్‌చేసింది "థాంక్యూ" అనేశాడు నీరసంగా. అతనికి తలంటిపోసి కొత్త బట్టలు ఇచ్చింది అరుణ. గుడికి వెళ్ళారు. హోటల్లో భోంచేశారు. ఇంటికి తిరిగొచ్చారు. పిల్లలు నిద్రపోయారు.

"పుట్టిన రోజన్న మాట్లాడగానే మీరసలు ఉత్సాహంగా లేనే లేరు. "అని బాధపడింద అరుణ. "మీకేం కావాలో చెప్పండి" అని బ్రతిమాలింది.

ఆశగా చూశాడు ఆనందరావు "అడిగితే తీరుస్తావా?" ఆశగా అడిగాడు.

"తప్పకుండా, ప్రామిస్" మాటిచ్చింది అరుణ.

మరుక్షణం అరుణ గుండెలో తలదాచుకున్నాడు. "అరుణా! మనం ఆవుని అమ్మేద్దాం అరుణా! కొనేవాళ్ళు దొరక్కపోతే ఎవరి కైనా పిల్చి దానం ఇచ్చేద్దాం! అరుణా ప్లీజ్! నా కోరిక తీర్చవూ!" దీనంగా ధ్వనించింది ఆనందరావు కంఠం. ●